క్లుప్తంగా

ఓటరుగా నమోదు చేసుకోవాలి

జమ్మికుంట: మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రమేశ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

రహదారి పనులు పూర్తి చేయాలి

గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి గన్నేరువరం మీదుగా ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామం వరకు నిర్మిస్తున్న డబుల్ రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యువజన నాయకుడు నూకల చింటూ కోరారు. శనివారం మైలారంలో విలేకర్లతో మాట్లాడుతూ.. గుంతలమయమైన రహదారి, దుమ్ము, ధూళితో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

రహదారులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

రామడుగు: రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు అవసరమైన రహదారుల నిర్మాణాల కోసం ప్రత్యేకంగా జీవో ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉన్నారు.

టీషర్టులు పంపిణీ

మానకొండూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే గ్రామీణ క్రీడోత్సవ కార్యక్రమంలో భాగంగా చెంజర్ల గ్రామానికి చెందిన జట్టుకు గ్రామానికి చెందిన తంశెట్టి రాజేశ్ అందజేసిన 15 టీషర్టులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్ శనివారం పంపిణీ చేశారు. నాయకులు గసికంటి సంపత్, గొల్లెన కొమురయ్య, కోండ్ర సురేశ్, కొత్తకొండ శంకర్, ముక్కెర సతీశ్ పాల్గొన్నారు.

బీఎల్‌వో కేంద్రాల పరిశీలన

మానకొండూర్ రూరల్: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న బీఎల్‌వో కేంద్రాలను తహసీల్దార్ రాజేశ్వరి శనివారం పరిశీలించారు. సదాశివపల్లి, లింగాపూర్, వెల్ది గ్రామాల్లోని సెంటర్లను పరిశీలించి బీఎల్‌వోలకు సూచనలు చేశారు. ఆదివారం కూడా సెంటర్లు తెరిచి ఉంటాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఆర్ఐలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యతో ఆన్‌లైన్ ఆలస్యం

శంకరపట్నం: సాంకేతిక సమస్యతో కుల గణన ఆన్‌లైన్ శనివారం ఆలస్యంగా ప్రారంభమైంది. శంకరపట్నం మండలంలో ఎన్యుమరేటర్లు కుల గణన సర్వే చేస్తున్నారు. సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు మధ్యాహ్నం వరకు సాంకేతిక సమస్యతో వేచి చూశారు. ఆలస్యంగా ప్రారంభం కావడంతో మందకొడిగా ఆన్‌లైన్ కొనసాగింది.

వర్గీకరణ చేయాలి

శంకరపట్నం: ఎస్సీ వర్గీకరణ చేయడంలో దేశంలో ముందుంటామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ అన్నారు. కేశవపట్నం అరుంధతి ఫంక్షన్ హాల్లో శనివారం సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్, అంజిబాబు, మధునయ్య, నర్సయ్య, భూమయ్య, రవి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాంల పంపిణీ

హుజూరాబాద్: రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అదే పాఠశాలలో పని చేసే రాళ్లబండి విజయ రూ.10వేలు విలువ చేసే యూనిఫాంలను శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం ప్రదీప్‌కుమార్, సురేందర్, సుకన్య, సరిత, జమున, భాగ్యలక్ష్మి, శేఖర్ ఉన్నారు.

ప్రజాపాలనపై ఆటాపాటా..

చొప్పదండి: పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ప్రజాపాలనపై సాంస్కృతిక సారథి కళాకారులతో ఆటాపాటా నిర్వహించారు. చాకుంట, కొలిమికుంట గ్రామాల్లో కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు. కళాకారులు మురళి, వాణి, శంకర్, తిరుపతిగౌడ్, శ్రీకాంత్‌చారి, సోని, రాధ, సంధ్య, అర్చన, తదితరులు పాటలు పాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

ముందస్తు అరెస్ట్

జమ్మికుంట: పట్టణంలోని 27వ వార్డు కౌన్సిలర్ గాజుల భాస్కర్, మొలుగూరి దిలీప్‌ను పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండో విడత దళితబంధు విడుదల చేసేవరకు ఎన్ని కేసులు పెట్టినా ప్రజాప్రతినిధిగా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. దళితబంధు సాధన సమితి సభ్యుడు మంద రాజేశ్ మాట్లాడుతూ.. దళితబంధుపై పోరాటం చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు.

ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు



తిమ్మాపూర్: వారం రోజులుగా నిర్వహిస్తున్న 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ వాగేశ్వరి, మహాత్మానగర్ శ్రీచైతన్య ఫార్మసీ కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల పండుగలు ప్రతిబింబించేలా వస్త్రధారణ, చేసిన అలంకరణ ఆకట్టుకున్నాయి. అనంతరం మోడల్ స్కూల్లో వాగేశ్వరి ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్త్రీలలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ముగింపు వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలకు ఆయా కళాశాలల చైర్మన్లు గంద్ర శ్రీనివాస్‌రెడ్డి, ముద్దసాని రమేశ్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి, దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

మానకొండూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. మహిళలకు త్రోబాల్, పురుషులకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈషా ఫౌండేషన్ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి నేర్పిన గుణపాఠంతో తిరిగి విజయం సాధించేవరకు పోరాడాలని సూచించారు. తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, ఎంఈవో మధుసూదనాచారి ఫౌండేషన్ వలంటీర్లు మమత, తిరుపతి, నాగరాజు, ప్రదీప్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

దళితులను మోసం చేసిందే బీఆర్‌ఎస్

వీణవంక: దళితబంధు విషయంలో దళితులను బీఆర్‌ఎస్ పార్టీ మోసం చేసిందని, హుజూరాబాద్‌లో దళితబంధు ఆగిపోవడానికి కారణం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డేనని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ.10లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి బాధితులకు అందించారు. బొంతుపల్లి గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

పోలీస్ బలగాల మధ్య..

దళితబంధు బాధితులు అడ్డుకుంటారనే ముందస్తు సమాచారం మేరకు పోలీసులు గట్టి బందోబస్తీ ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా సుమారు వందకు పైగా పోలీసులను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి తదితరులున్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ప్రణవ్

చెక్కులు పంపిణీ చేసేందుకు ప్రణవ్ ఎవరు..?

వీణవంక: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఎవరని, చెక్కులు ప్రభుత్వానివా.. లేక కాంగ్రెస్ పార్టీ చెక్కులా అని బీజేపీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చల్లూరు గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నరసింహారాజు, పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్, వినోద్, ఎనగంటి శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, శంకర్, నవీన్, సదానందం ఉన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

గంగాధర: బూర్గుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం తీరును జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు తనిఖీ చేశారు. బూర్గుపల్లి పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనం చేసిన ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసుకోగా.. మరి కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వైద్య సిబ్బంది చికిత్స చేశారు. శనివారం డీఈవోతో పాటు జిల్లా సివిల్ సప్లయ్ డీఎం శ్రీకాంత్, క్వాలిటీ కంట్రోల్ అధికారి అశోక్ తనిఖీ చేశారు. బియ్యం కొత్తవి కావడం వల్లే అన్నం దొడ్డుగా రావడంతోపాటు ఉండలు కట్టి విద్యార్థులు అన్నం తినడానికి ఇబ్బంది పడుతున్నారని, బియ్యం వేరేవి పంపించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చిన అధికారులు బోరుబావి నీటితోపాటు మినరల్ వాటర్‌తో వేరువేరుగా వంట చేయించారు. అయినా భోజనంలో మార్పు లేదు. మెనూ ప్రకారం వంట చేయించడంతోపాటు విద్యార్థులకు ధైర్యం చెప్పడానికి అధికారులు భోజనం చేశారు.



భోజనం చేస్తున్న డీఈవో, అధికారులు

బీజేపీ నాయకుల సంబరాలు

హుజూరాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడాన్ని హర్షిస్తూ శనివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు బాణసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కార్యదర్శి కరుణాకర్, కౌన్సిలర్ నల్ల సుమన్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, తుమ్మల శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు రావుల వేణు, సీనియర్ నాయకుడు కొలిపాక శ్రీనివాస్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు గంట సంపత్, బోరగల సారయ్య తదితరులున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. డాక్టర్ శ్రీరాంశ్యామ్, ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కోరే రవీందర్, పల్లపు రవి, కైలాసకోటి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో బీజేపీ నాయకుల సంబరాలు

సంక్షిప్త వార్తలు

కరపత్రం ఆవిష్కరణ

హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర నాయకులు భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్ మాట్లాడుతూ.. ఈనెల 26న భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్లతో ఉంటుందన్నారు. కండె సుధాకర్, మ్యాక రమేశ్, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, శనిగరం భాస్కర్, బత్తుల రాజలింగం, వేల్పుల ప్రభాకర్, ఆకునూరి సారయ్య, వేల్పుల భాస్కర్, ఎర్ర కార్తీక్, వేముల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పరిశోధనలకు కొలమానం వ్యాసాలు

హుజూరాబాద్: నాణ్యమైన పరిశోధనలకు రాసిన వ్యాసాలు కొలమానాలని కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ రాజగోపాల్ అన్నారు. సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డైరెక్టర్ డాక్టర్ శంకర్ అధ్యక్షతన పరిశోధకులు పరిశోధన అంశం ఎంచుకొనుట–నాణ్యమైన వ్యాసాలు రాయుట అనే అంశంపై సదస్సు జరిగింది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్, ఇంటర్నల్ క్వాలిటీ సెల్ డీన్, ఏఐఎంఎల్ విభాగాధిపతి ప్రవీణ్‌రావు, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ డీన్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం.వి.సతీశ్‌కుమార్ తదితరులున్నారు.

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

హుజూరాబాద్: మున్సిపల్ పరిధి బోర్నపల్లిలోని ఆయుర్వేద వైద్యశాలలో యోగా శిక్షణ తరగతులు శనివారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సరోజన మాట్లాడుతూ.. యోగా శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు జరుగుతాయన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలకు యోగా శిక్షకురాలు మౌనిక యోగాపై అవగాహన కల్పించారు.

మొక్కలు నాటిన ఎన్‌సీసీ కెడెట్లు



హుజూరాబాద్: సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎన్‌సీసీ అధికారి కల్లం రవీంద్రబాబు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

చిగురుమామిడి: నవాబుపేట్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కంది తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు వచ్చిందన్నారు. షాబుద్దీన్, ప్రవీణ్‌కుమార్, లక్ష్మణ్, గూళ్ల కనకయ్య, బురికిజాల రాజన్న, కంది నాగరాజు, ఆదిమల్లయ్య పాల్గొన్నారు.

నియామకం

కార్యవర్గం ఎన్నిక

చిగురుమామిడి: రేకొండ గ్రామ పెద్దమ్మ తల్లి ఉత్సవ కమిటీని శనివారం ఆలయ ఆవరణలో ఎన్నుకున్నారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ తల్లి ఉత్సవాలు వచ్చేనెల 17 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. చైర్మన్‌గా పిట్టల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా కొలిపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా తీగల చంద్రమౌళి, కార్యదర్శిగా పిట్టల అంబదాసు ఎన్నికయ్యారు.

టీటీయూ మండల అధ్యక్షుడిగా నాగరాజు



నాగరాజు



వేణుగోపాల్

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాలలో తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలంపెల్లి ఆదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల శాఖ కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవోజు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా తోట వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడిగా భూక్య తిరుపతి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా ముక్కమల సుజాత, ఉపాధ్యక్షులుగా మాడిశెట్టి విజయ్‌కుమార్, సోమ నగేశ్, బండ సారంగం, కార్యదర్శులుగా కుర్ర శ్రీనివాస్, తాండ్ర హరీశ్‌కుమార్, మహిళా కార్యదర్శులుగా మడికొండ వినీత, అనూష, ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి, సభ్యులను ఎన్నుకున్నారు.

ఎట్టకేలకు బదిలీ అయిన డిప్యూటీ తహసీల్దార్

చిగురుమామిడి: డిప్యూటీ తహసీల్దార్ పార్థసారథి ఎట్టకేలకు హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని ఇల్లందకుంట మండలానికి బదిలీ అయ్యారు. శనివారం కరీంనగర్ ఆర్డీవో కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గత నెల 24న తహసీల్ కార్యాలయంలో తన భూమిని పట్టా చేయమని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దళిత వికలాంగుడు మాతంగి తిరుపతి వెళ్లగా.. ఆయనపై దాడి ఫలితమే బదిలీ అయినట్లు సమాచారం.

రైతుపై కేసు

గంగాధర: విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని తిట్టడంతోపాటు విధులకు ఆటంకం కలిగించిన రైతుపై గంగాధర పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. వెంకటాయిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుగండ్ల కరుణాకర్‌రెడ్డి అనే రైతు గంగాధరలోని కేడీసీసీ బ్యాంకుకు వెళ్లి పట్టాదారు పాసు పుస్తకమివ్వాలని అసిస్టెంట్ మేనేజర్‌ను అడిగాడు. తీసుకున్న రుణం చెల్లించి పాసు పుస్తకం తీసుకెళ్లాలని సూచించాడు. దీంతో ఆగ్రహించిన కరుణాకర్‌రెడ్డి బ్యాంకు సిబ్బందిని బూతులు తిట్టడంతోపాటు విధులకు ఆటంకం కలిగించాడు. అసిస్టెంట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట: ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శనివారం తెలిపారు. పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ సమీపంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గస్తీ పోలీసులు పరిశీలించారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో విలాసాగర్ గ్రామానికి చెందిన యాదగిరి, రాజుపై కేసు నమోదు చేశారు.

రోడ్డుపై కొండచిలువ

శంకరపట్నం: వంకాయగూడెం గ్రామ శివారులో శనివారం రాత్రి జాతీయ రహదారి నుంచి కొండచిలువ దాటింది. వంకాయగూడెం శివారులో చెరువు ఉండగా.. వరిపొలాలు కోశారు. కోసిన వరిపొలాల నుంచి కొండచిలువ రోడ్డుపైకి చేరుకుంది. కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారిపై వాహనాలు వెళ్తుండగా.. కొండచిలువ రోడ్డుపై నెమ్మదిగా దాటుతోంది. డ్రైవర్లు గమనించి వెళ్లడంతో రోడ్డు దాటి వెళ్లింది.

కిడ్నీ సమస్యతో మహిళ మృతి

శంకరపట్నం: రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి భూలక్ష్మి(50) కిడ్నీ సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రెండు కిడ్నీలు చెడిపోగా.. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థుల క్షేత్ర సందర్శన

హుజూరాబాద్‌రూరల్: తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిల సీబీఎస్‌ఈ పాఠశాల విద్యార్థులు జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని శనివారం సందర్శించారు.



హుజూరాబాద్: కాట్రపల్లి గ్రామంలోని మురుగు కాలువల నుంచి తీసిన చెత్తను పారిశుధ్య సిబ్బంది తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
టి.సునీత, ఎంపీడీవో, సెల్ నం.: 9989930709

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

26న ముఖ్య నాయకుల సమావేశం

తిమ్మాపూర్: ఈనెల 26న మండలంలోని అన్ని పార్టీలకు సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేశారు. తిమ్మాపూర్ బస్టాండ్ సమీపంలో నెలకొల్పిన బాబాసాహెబ్ అంబేడ్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు మహాత్మానగర్‌లోని తాపాల నరసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబంధించిన అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. 26న తిమ్మాపూర్‌లోని అంబేడ్కర్ భవనంలో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్ని పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తాజా మాజీ ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్, బీజేపీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు వంతడుపుల సంపత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్, సీపీఐ జిల్లా నాయకుడు గంగిపెల్లి శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ, బోయిని తిరుపతి, సంగుపట్ల మల్లేశం, ఎల్కపల్లి స్వామి, అబ్దుల్ సమాద్, ఉప్పులేటి రాజు, మాతంగి రాజయ్య, అలవాల నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థి ఇ.శశివర్దన్ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ అండర్–14 పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 25 నుంచి 27 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని ఉపాధ్యాయులు తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి శనివారం అభినందించారు.



విద్యార్థిని అభినందించిన సీపీ

రామడుగు: గోపాల్‌రావుపేట అక్షర పాఠశాలకు చెందిన విద్యార్థి కమటం అద్వైత ఎస్‌జీఎఫ్ కరాటే అండర్–14 జాతీయ పోటీలకు ఎంపికయింది. అద్వైతను శనివారం కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి అభినందించారు. పాఠశాల చైర్మన్ మినుకుల మునీందర్, డైరెక్టర్ రాధ, కరాటే జనరల్ సెక్రటరీ బొల్లి అయిలయ్య, ఇంటర్నేషనల్ జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లొమా కోచ్ సుంకె రాజు, తల్లిదండ్రులు శ్రీనివాస్, మమత పాల్గొన్నారు.



అద్వైతను అభినందిస్తున్న సీపీ అభిషేక్ మహంతి

ఆలయంలో అన్నదానం

మానకొండూర్: భగవాన్ సత్యసాయిబాబా జయంతి సందర్భంగా చెంజర్ల గ్రామంలో సత్యసాయి ఆలయం వద్ద సత్యసాయి సేవాసమితి అధ్యక్షుడు సాయిరి దేవయ్య, కన్వీనర్ సుదగోని వెంకటయ్య అధ్యక్షతన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, అభిషేకం చేశారు. ప్రైమరీ స్కూల్, హైస్కూల్లో విద్యార్థులు, గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేసి సాయంత్రం కేక్ కట్ చేశారు. సత్యసాయి సేవాసమితి కోఆర్డినేటర్లు వంగల మధుసూదన్, పెట్టం సంపత్, దూలం పరశురాములు, గొల్లెన కొమురయ్య, బొమ్మన పరశురాములు, బైరి ఎల్లయ్య, సుదగోని వీరస్వామి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ గడ్డి గణేశ్, రజనీకాంత్, బుర్ర చంద్రాకర్ పాల్గొన్నారు.


జమ్మికుంట: పట్టణంలోని సాయి మందిరంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా జయంతిని శనివారం నిర్వహించారు. సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 150 మంది మున్సిపల్ కార్మికులకు చెద్దర్లు, బస్టాండ్‌లో ప్రయాణికులకు అల్పాహారం అందజేశారు. సంగీత విభావరి, భజన, బాలవికాస్ పిల్లల కూచిపూడి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సతీశ్, డాక్టర్ సత్యం, సావిత్రి, చందా విశ్వనాథం, పారిజాతం, గన్ను ఉపేందర్ శోభారాణి పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సభ్యులు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

రామడుగు: వెంకట్రావుపల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామివారి దేవాలయంలో శనివారం శ్రీపరమహంస పరివ్రాజకాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య మహాస్వామివారి చేతుల మీదుగా శ్రీసీతారామచంద్రస్వామివార్ల యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. దేవాలయంలో కళావాహన మహాపూర్ణాపూజ, ప్రథమ పూజ సర్వదర్శనం, శ్రీసీతారామచంద్రస్వామివారి శాంతి కల్యాణోత్సవం వేదపండితులు నిర్వహించారు.



పూజ నిర్వహిస్తున్న హంపి విరూపాక్ష విద్యారణ్య మహాస్వామి

ఆలయ నిర్మాణానికి విరాళం

గంగాధర: ఉప్పరమల్యాల గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయానికి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు వొడ్నాల యగ్నేశ్ శనివారం రూ.20వేల విరాళం అందజేశారు. నాయకులు బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, మోతె నర్సింహారెడ్డి, ముద్దం నగేశ్, విజయేందర్‌రెడ్డి, మహేశ్, కిషన్, మల్లేశం, వంశీ, కమటం శ్రీనివాస్, ఆముదాల రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో న్యాయ విజ్ఞాన సదస్సు

వీణవంక: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో హుజూరాబాద్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య, అడిషనల్ మెజిస్ట్రేట్ స్వాతి, పద్మసాయి హాజరై మాట్లాడారు.